క్లుప్తంగా

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు


సామర్లకోట పంచారామ క్షేత్రంలో కుమారా రామ భీమేశ్వరస్వామి

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమార రామభీమేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది, విశ్వావసు నామ సంవత్సరంలో తొలి సోమవారం కావడం, రంజాన్‌ను పురస్కరించుకొని సెలవుదినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. పిఠాపురం మహారాజా గోత్ర నామాలతో ఆలయ పండితులు నిర్వహించిన తొలి అభిషేకం, తొలిపూజలను తిలకించడానికి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు ధ్వజస్తంభం వద్ద ఉన్న శివలింగానికి స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, సన్నిధిరాజు వెంకన్న, చెరుకూరి రాంబాబు పూజాదికాలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది, భక్త సంఘ నాయకులు సేవలందించారు.

కోర్లమ్మ జాతరకు ఏర్పాట్లు


అమ్మవారి ఆలయం వద్ద పందిరి రాట వేస్తున్న సర్పంచ్ తదితరులు

పెద్దాపురం: మండలంలోని చదలాడ గ్రామ దేవత కోర్లమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లలో భాగంగా సోమవారం పందిరి రాట ముహూర్తం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ ఏర్పాటులో భాగంగా సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఒబిలిశెట్టి పెద్దకాపు, శేరు వెంకబాబు, ఒబిలిశెట్టి శ్రీ బాలయోగి చేతుల మీదుగా పందిరి రాట వేసి తొలి గరగను ఊరేగించారు. ఉగాది అమవాస్య నుంచి మళ్లీ మూడో అమావాస్య వరకు అమ్మవారి గరగను మూడు దఫాలుగా ఊరేగించి మూడో అమావాస్య రోజున జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఒబిలిశెట్టి కాశీ విశ్వనాథం, తమ్మారావు, అరవపల్లి భద్రం, ఏసుబాబు, ఒబిలిశెట్టి ఆనందరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బద్దిగడుగు ఉత్సవం


నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద బద్దిని తీసుకువస్తున్న ఆసాదులు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి బద్దిగడుగు ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ ఆర్.సౌజన్య ఆధ్వర్యంలో ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఏటా ఉగాది రోజున అమ్మవారి ఆలయ తలుపులు మూసివేసి మరుసటి రోజున ఆలయ తలుపులు తెరచి బద్ది ఉత్సవాన్ని నిర్వహిస్తుంటారు. బాజా భజంత్రీలతో ఏలేరు నదికి వెళ్లి బద్దిని కడిగి తీసుకువచ్చి అమ్మవారి ఆలయంలో ఉంచుతారు. గరగను పూజించి అమ్మవారికి దీప, ధూప నైవేద్యం నిర్వహిస్తారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వేగుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవం

పిఠాపురం: గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామదేవత వేగుళ్లమ్మ అమ్మవారి ఆలయ నవమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు స్మార్త విద్యార్థుల పండిత బృందంతో మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, అమ్మవారికి పంచామృతాలు, హరిద్రా కుంకుమ సుగంధ జలాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి లలితా సహస్రనామాలతో కుంకుమార్చన జరిపించారు. నీరాజన, మంత్రపుష్పాలు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవా సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా ఈ పూజా కార్యక్రమాలు జరిపించినట్లు తెలిపరు.

వంతెనకు నేడు శంకుస్థాపన

సామర్లకోట: మండల పరిధిలో మాధవపట్నం శివారు జమునా నగర్‌లో వంతెనకు శంకుస్థాపన జరుగుతుందని ఎంపీడీఓ కె.హిమామహేశ్వరి సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.17 లక్షలతో నిర్మించే వంతెనకు ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప శంకుస్థాపన చేస్తారన్నారు. అదే విధంగా మాధవపట్నం, పి.వేమవరం గ్రామాలలో జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ హాజరై పింఛన్ల పంపిణీపై సమాచారం సేకరిస్తారని తెలిపారు.

అంతరతో అదనపు ఆదాయం

- అసలు పంట పెట్టుబడికి ఆధారం
- స్వల్ప కాలంలో రైతులకు చేదోడు
- ప్రోత్సహిస్తున్న అధికారులు


బొప్పాయి తోటలో అంతర పంటగా బంతి పూల సాగు


బొప్పాయి తోటలో అంతర పంటగా పుచ్చ సాగు

పిఠాపురం: వేసిన పంట చేతికి వచ్చే వరకు రైతుకు ఆదాయం ఉండదు. ఆదాయం వచ్చే వరకు పెట్టుబడి తప్పదు. దీంతో రైతుకు ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ నేపథ్యంలో రైతులు అంతర పంటలపై దృష్టి సారించారు. అసలు పంట చేతికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని ఇస్తుండడంతో పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా పోతోంది. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు ఆరు వేల ఎకరాల్లో బీర, బొప్పాయి, కొబ్బరి, మామిడి, వంగ, టమాటా, దొండ, బెండ, బీర, చిక్కుడు వంటి వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. వీటిలో దొండ, బెండ, వంగ, బొప్పాయి, మామిడి, కొబ్బరి, కోకో తదితర పంటలలో అంతర పంటలుగా చామంతి, బంతి, కనకాంబరం, పుచ్చ, బీర, కాలిఫ్లవర్, కాబేజీ, వంటి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో పంట అందుబాటులోకి వచ్చే సమయానికి ఈ అంతర పంటలు ముందుగానే కోతకు వచ్చి ఆదాయాన్ని ఇస్తున్నాయని తద్వారా తమకు ఆర్థిక భారం తగ్గుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో అంతర పంటల సాగు జోరుగా సాగుతోంది. ఈ పంటలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. దీంతో వీటి సాగుకు పెట్టుబడి తగ్గి ఆదాయం ఎక్కువగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

పెట్టుబడి సమస్య తగ్గింది

మా పొలంలో బొప్పాయి సాగు చేపట్టాను. పంట చేతికి రావడానికి కొన్ని నెలలు పడుతుంది. అప్పటి వరకు పెట్టుబడి తప్ప ఆదాయం ఉండదు. దీంతో ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మా బొప్పాయి తోటలో అంతర పంటగా బంతి సాగు చేశాను. బంతి తోట కేవలం నెల రోజుల్లోనే అందుబాటులోకి వచ్చి ప్రతి రోజు ఆదాయం వస్తోంది. ఎండాకాలం కావడంతో పూలకు మంచి గిరాకీ కూడా ఉండి ఆదాయం బాగుంది. దీంతో ఒక పక్క ఆదాయం తీసుకుంటు మరో పక్క బొప్పాయి పంటకు కావాల్సిన పెట్టుబడి పెడుతున్నాను. అంతర పంటల సాగు వల్ల ఆదాయం వస్తుండడంతో చాలా మంది రైతులు ఈ విధానం చేపట్టారు.

– గట్టిం రాంబాబు, రైతు, దుర్గాడ, గొల్లప్రోలు మండలం

బహుళ ప్రయోజనాలు



అంతర పంటలు సాగు వల్ల రైతులకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అంతర పంటల సాగు వల్ల భూమిలో తేమ శాతం తగ్గకుండా ఉంటుంది. భూమి సారవంతమవుతుంది అవుతుంది. రైతుకు అదనపు ఆదాయం వస్తుంది. అంతర పంటల్లో పూల తోటలు పుచ్చ, టమాటా, చిక్కుడు వంటి పంటలు వేయడం వల్ల సీజన్‌ను బట్టి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో రైతులకు అంతర పంటల సాగుపై అవగాహన కల్పించడం వల్ల ఎక్కువ మంది రైతులు ఆ సాగు ఎక్కువగా చేపట్టారు. పూల వ్యాపారం ఎక్కువగా ఊపందుకుంది. పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో ప్రతి రోజు సుమారు 5 టన్నుల వరకు వివిధ రకాల పూల విక్రయం జరుగుతోంది.

– కేఎస్ శైలజ, ఉద్యాన శాఖాధికారి, పిఠాపురం

ఆర్‌బీ కొత్తూరులో అగ్ని ప్రమాదం

రూ.1.5 లక్షల ఆస్తినష్టం


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పెద్దాపురం: మండలంలోని ఆర్‌బీ కొత్తూరులో సోమవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన ఈపి సింహాద్రి, ఈపి శ్రీనులకు చెందిన పూరి గుడిసెల పక్కన ఉన్న గడ్డి వామి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. స్థానికుల సమాచారంతో పెద్దాపురం అగ్నిమాపక అధికాధికారి శ్రీహరి ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చి మంటలను అదపుచేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.5 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించి ఉంటుందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

రాములోరి కల్యాణానికి పందిరి రాట


శ్రీరామ నవమికి పందిరి రాట వేస్తున్న భక్తులు


పసుపు కొడుతున్న ముత్తైదువులు

పిఠాపురం: ఈనెల ఆరో తేదీన శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించనున్న సీతా రాముల కల్యాణానికి సోమవారం పలు రామాలయాల వద్ద శ్రీకారం చుట్టారు. పిఠాపురం పుల్లయ్య కాలనీ వీధి శాలిపేటలో వేంచేసి ఉన్న కోదండ రామాలయం వద్ద శ్రీరామ నవమి వేడుకలకు పందిరి రాట ముహూర్తం నిర్వహించారు. 6వ తేదీన శ్రీరామనవమి రోజున ఉదయం 8 గంటలకు కళ్యాణం అనంతరం అన్నదానం జరుగుతాయని, మధ్యాహ్నం పల్లకి సేవ, 8వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ పుష్ప యాగంతో వేడుకలు ముగుస్తాయి అని ఆలయ నిర్వాహకులు నల్ల శ్రీను భక్త బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోవరాజు, సత్యనారాయణ, త్రిమూర్తులు, అప్పారావు, ఆలయ అర్చకులు విజయ జనార్దనాచార్యులు మహిళా భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.


పిఠాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

క్రైస్తవుల శాంతి ర్యాలీ

పిఠాపురం: ఇటీవల మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ పిఠాపురంలో క్రైస్తవులు కదం తొక్కారు. వందలాది మంది పిఠాపురం ఆర్టీసీ బస్టాండ్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ మృతిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి నిజాలను ప్రజలకు తెలియజేసి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలతో పాటు పిఠాపురం పట్టణం, గొల్లప్రోలు నగర పంచాయతీలకు చెందిన వందలాది క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆనంది బాయి జోషి జయంతి

కాకినాడ రూరల్: తొలి భారతీయ వైద్యురాలు ఆనంది బాయి జోషి జయంతిని రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పూనాలో 1865 మార్చి 31న సనాతన బ్రహ్మణ కుటుంబంలో జన్మించిన ఆనందీబాయి తనకు పుట్టిన బిడ్డ పది రోజులకే మరణించడంతో డాక్టర్ అవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుని తొలి భారతీయ వైద్యురాలిగా చరిత్రలో నిలిచారని వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. భర్త సహకారంతో వైద్య శాస్త్రాన్ని అమెరికాలో అభ్యసించి, తిరిగి దేశానికి వచ్చి కొల్హాపూర్ సంస్థానానికి వైద్య రాలుగా సేవలందించారన్నారు. క్షయ వ్యాధితో ఆమె మరణించారన్నారు. కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేమాంలో వ్యక్తిపై దాడి

కేసు నమోదు


మేడిశెట్టి సత్తిబాబు

కాకినాడ రూరల్: మండలంలోని నేమాం గ్రామంలో రామాలయం వద్ద ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన మేడిశెట్టి సత్తిబాబుపై అదే గ్రామానికి చెందిన గంటా సత్తిబాబు దాడి చేసి గాయపరచడంతో తిమ్మాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి ఎస్సై ఆర్‌వీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రామాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం కోసం వంట పనులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో కూరగాయలు కోస్తుండగా మద్యం తాగి అక్కడికి వచ్చిన మేడిశెట్టి సత్తిబాబు అక్కడివారిని అకారణంగా దూషించడంతో గ్రామస్తులు వారించారు. అయినప్పటికీ వినకపోవడంతో గంటా సత్తిబాబు అతడిని గాయపరిచారు. రక్తం వచ్చేలా గాయలవ్వడంతో బాధితుడిని ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

జాతరలో ఇరు వర్గాల ఘర్షణ

గోకవరం: మండలంలో కొత్తపల్లి గ్రామంలో నూకాలమ్మ జాతరలో ఆదివారం రాత్రి రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. జాతరలో ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిని గుర్తించిన పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులపై సైతం వారు దాడికి దిగారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. దాడికి ప్రేమ వ్యవహారమే కారణమని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ఎస్సై పవన్‌కుమార్‌ని వివరణ కోరగా జాతరలో ఇరు వర్గాల మధ్య దాడి జరిగిన మాట వాస్తవమేనన్నారు. అడ్డుకున్న పోలీసులకు స్వల్పగాయాలయ్యాయని, ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.

కాలినడకన భద్రాద్రికి పయనం

ప్రత్తిపాడు: మండలంలోని ఏలూరు గ్రామానికి చెందిన 15 మంది రైతులు భద్రాద్రికి కాలినడకన సోమవారం బయలుదేరారు. ఏటా సీతారాముల కల్యాణానికి రైతులు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీ. పాదయాత్ర వల్ల పంటలు బాగా పండుతాయని, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని రైతులు తెలిపారు. కార్యక్రమంలో కొట్టేటి నాని, గంటా బాబ్జి, సత్యంశెట్టి సాయి, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు


పెద్దాపురంలో రంజాన్ ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ముస్లింలకు శుభాకాంక్షలు చెప్తున్న ఎమ్మెల్యే రాజప్ప

సామర్లకోట: రంజాన్ వేడుకలను ముస్లింలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానిక రాజీవ్ గృహకల్ప సమీపంలోని జగనన్న లే అవుట్‌లో మహిళలు, పురుషులు వేర్వేరుగా ప్రార్థనలు చేశారు. మత గురువు ఫిర్‌జిలామ్ రంజాన్ ప్రాధాన్యాన్ని వివరించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల బాబు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీమ్‌లు ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న ముస్లింల ప్రార్థనా మందిరంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. పిఠాపురం రోడ్డులోని మసీద్ వద్ద కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు సామర్లకోట సీఐ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు అబిబుల్లా, రెజాన్‌సాకెబ్, మునీర్, సఫీయుల్లాలు పాల్గొన్నారు. అలాగే హిందువులు, క్రైస్తవులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. వారు చేసిన సేమియా పాయసం, పిండి వంటలను బంధువులు, స్నేహితులకు పంచారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

పెద్దాపురం: స్థానిక కట్టమూరు పుంతలో ఈద్గా మెట్ట వద్ద ఈదుల్ ఫీతర్ (రంజాన్) వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద మసీదు ఇమాం అబ్దుల్ గఫర్‌ఖాన్ నమాజ్ ఆచరించగా రెండు మసీదులకు చెందిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అగ్రో మాజీ డైరెక్టర్ సయ్యద్ జానీ, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు తదితరులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా వైఎస్సార్ సీపీ

నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత

పిఠాపురం: వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు అండగా ఉంటారని వారి అభివృద్ధి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత అన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఆమె పిఠాపురం పట్టణం గుట్ల వీధి, గోల్డ్ మార్కెట్ మసీదులలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముస్లిం మత పెద్దలను ముస్లిం సోదరులను మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్స్ అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు ఖలీల్‌షా, గండేపల్లి బాబీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు రావుల మాధవరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి పలువురు కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ముస్లింలతో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి		నాగులపల్లి-1,2	9493288248
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్	అమీనాబాద్ -1	8555818794
ఉప్పాడ- 1	9951422177	అమీనాబాద్-2	8332006890
ఉప్పాడ-2	6304179606	యండపల్లి-1	9949563505
ఉప్పాడ-3	6976476445	యండపల్లి-2	9391545575
ఉప్పాడ-4	9494464562	గోర్స	9392881512
కొత్తపల్లి	9949470886	పొన్నాడ-1	9704397769
కొమరగిరి-1,2	9492143912	పొన్నాడ-2	8106235468
రమణక్కపేట	8185994997	కుతుకుడుమిల్లి	9493982629
శ్రీరాంపురం	8185994997	వాకతిప్ప	9618788873
కొండెవరం-1	9492834413	అమరవిల్లి	9059551199
కొండెవరం-2	8886384494	కొత్తమూలపేట	9666855856
మూలపేట	9133666825	పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:		కుతుకుడుమిల్లి	7382541185
		మూలపేట	8520884631
		నాగులపల్లి-1,2	9573988008
		పొన్నాడ-1	9182201374
అమీనాబాద్-1	7386077149	పొన్నాడ-2	8179709758
అమీనాబాద్-2	7780567256	రమణక్కపేట	9603219368
గోర్స	9849656965	శ్రీరాంపురం	9603219368
ఇసుకపల్లి	9849731604	ఉప్పాడ-1	9959218940
కొమరగిరి-1	9704528158	ఉప్పాడ-2, 3	7901016867
కొమరగిరి-2	9502081478	ఉప్పాడ-4	9866866439
కొండెవరం-1,2	9292353211	వాకతిప్ప	9533535365
అమరవల్లి	9603221139	యండలల్లి-1	9398426606
కొత్తపల్లి	99517307454	యండపల్లి-2	9573252965

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ		మున్సిపల్ ఆర్ఐ	90146 00920
		మున్సిపల్ టీపీఓ	98499 07123
		శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
మున్సిపల్ కమిషనర్	98499 05808	అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
మున్సిపల్ మేనేజర్	98499 07118	**ప్రభుత్వాస్పత్రి**	
మున్సిపల్ డీఈ	96769 68282	సూపరింటెండెంట్	80082 88125
మున్సిపల్ ఏఈ	98499 07122	పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
మున్సిపల్ ఆర్వో	98499 07120	తహసీల్దార్	98499 03876

కొత్తపల్లి మండల అధికారులు

		ఎస్సై	94409 00752
		సీఐ పిఠాపురం	94407 96523
తహసీల్దార్	91542 47464	వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
ఎంపీడీఓ	94401 13090	కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
ఇంజినీర్	99890 78030	నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642	కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
హౌసింగ్ ఏఈ	70939 30455	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఈఓపీఆర్డీ	99489 27333	ఎంఈఓ	92467 34465
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378	ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
డ్వాక్రా ఏపీఎం	89788 81622	ఇరిగేషన్ జేఈ	83310 75078